# కుటుంబ

మార్గసూచికా పుస్తకము

# కుటుంబ

## మార్గసూచికా పుస్తకము

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘముచే ప్రచురించబడెను
సాల్ట్ లేక్ సిటి, యూటా

© 1992, 1999, 2001, 2006 by Intellectual Reserve, Inc
అన్ని హక్కులు కలిగియున్నది.
భారత దేశంలో ముద్రించబడినది.

ఆంగ్ల ఆమోదము: 2/06
అనువాద ఆమోదము: 2/06
*Family Guidebook* యొక్క అనువాదము
Telugu

# విషయసూచిక


| | |
|---|---|
| "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" | iv |
| కుటుంబము యొక్క నిర్మాణము మరియు ఉద్దేశము | 1 |
| గృహమునందు సువార్తను బోధించుట | 5 |
| కుటుంబ బాధ్యతలను నెరవేర్చుట | 15 |
| నాయకత్వ తర్ఫీదు | 19 |
| గృహమందు ఆరాధన కార్యక్రమములను జరుపుట (దూరముగానున్న ప్రాంతములలోని కుటుంబముల కొరకు) | 20 |
| యాజకత్వపు విధులు మరియు దీవెనలు | 22 |
| సంఘ వనరులను సంపాదించుట మరియు కుటుంబ చరిత్రపై సమాచారమును కనుగొనుట | 31 |

# “కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన”

1995 లో ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండుమంది అపొస్తలులు కోరము “కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన” విడుదల చేసెను. ఈ ప్రకటన సంఘ చరిత్ర అంతటా ప్రవక్తలు అనేకసార్లు వివరించిన సిద్ధాంతములు మరియు ఆచారముల యథార్థతను ప్రకటించును. ప్రతి కుటుంబము యొక్క సంతోషము మరియు శ్రేయస్సుకు ముఖ్యమైన సూత్రములను అది కలిగియున్నది. కుటుంబ సభ్యులు ప్రకటనను చదవవలెను మరియు దాని నియమములచే జీవించవలెను.

---

“మేము యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండుమంది అపొస్తలుల సలహామండలి సగర్వముగా ప్రకటించునదేమనగా స్త్రీ మరియు పురుషుల మధ్య వివాహము దేవుని చేత నియమింపబడినది మరియు సృష్టికర్త ప్రణాళిక అయిన ఆయన పిల్లల యొక్క నిత్య గమ్యమునకు కుటుంబము కేంద్రమైయున్నది.

“మానవులందరూ—స్త్రీ మరియు పురుషుడు—దేవుని యొక్క స్వరూపములో సృష్టించబడిరి. ప్రతి ఒక్కరు పరలోకపు తల్లిదండ్రులకు ప్రియమైన ఆత్మ కుమారుడు మరియు కుమార్తె అయియున్నారు మరియు, అటులనే, ప్రతి ఒక్కరూ ఒక దైవిక స్వభావము మరియు గమ్యమును కలిగియున్నారు. వ్యక్తి మర్త్యత్వమునకు ముందు లోకమునందు, మర్త్యత్వము నందు, మరియు నిత్య సంకల్పమునకు లింగభేదము అవశ్యకమైన విశేష లక్షణము.

“మర్త్యత్వమునకు ముందు రాజ్యములో ఆత్మ కుమారులు మరియు కుమార్తెలు దేవునిని ఎరిగి మరియు వారి నిత్యుడగు తండ్రిని ఆరాధించిరి, మరియు ఆయన ప్రణాళిక అయిన భౌతిక శరీరమును పొందగలుగుటకు మరియు సంపూర్ణతవైపు సాగిపోవు భూలోక అనుభవమును గణించుటకు మరియు ఆమె లేక అతని దైవిక గమ్యమైన నిత్యజీవ వారసత్వమును సంపూర్ణముగా గ్రహించుటకు అంగీకరించిరి. సంతోషము కొరకైన ఈ దైవిక ప్రణాళిక కుటుంబ బాంధవ్యములను మరణము తరువాత కూడ శాశ్వతముగా ఉండునట్లు చేయును. దేవాలయమందుండు పవిత్ర విధులు మరియు నిబంధనలు ప్రతి వారు దేవుని యొక్క సన్నిధికి తిరిగి వెళ్లుటకు మరియు కుటుంబాలకు నిత్యము కలిసుండుటను సుసాధ్యము చేయును.

“మాతృత్వమును గూర్చి దేవుడు ఆదాము మరియు హవ్వకు ఇచ్చిన మొదటి ఆజ్ఞ భర్త మరియు భార్యగా జన్మనిచ్చువారగుటకు వారి సామర్థ్యమునకు సంబంధించినది. దేవుడు భూమిని హెచ్చించి మరియు నింపుమని ఆయన బిడ్డలకిచ్చిన ఆజ్ఞ ఇప్పటికీ అమలులోనున్నదని మేము ప్రకటించుచున్నాము. పిల్లలను పుట్టించు పవిత్ర శక్తులు చట్టబద్ధముగా భార్య మరియు భర్తగా వివాహము చేయబడిన స్త్రీ మరియు పురుషుని, మధ్య మాత్రమే వినియోగింపబడవలెనను ప్రభువు ఆజ్ఞను మేము ప్రకటించుచున్నాము.

“మర్త్యత్వ జీవితము సృష్టించుటకు ఏర్పరచిన సాధనములు దైవికముగా ఏర్పరచబడినవని మేము ప్రకటించుచున్నాము. జీవితము యొక్క పవిత్రతను మరియు దేవుని నిత్యమగు ప్రణాళికలో దాని ప్రాధాన్యతను మేము రూఢిపరచుచున్నాము.

“భర్త మరియు భార్య ఒకరికొరకొకరు మరియు వారి పిల్లల కొరకు ప్రేమను మరియు భద్రతను కల్పించుటకు పవిత్రమైన బాధ్యతను కలిగియున్నారు. “బిడ్డలు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము” (కీర్తనలు 127:3). తల్లితండ్రులు వారి పిల్లలను ప్రేమలో, మరియు నిజాయితీలో, వారి శారీరక మరియు ఆత్మీయ అవసరతలను నిరూపించుకొనుటకు, ఒకరికొకరు ప్రేమించి సేవ చేసుకొనుటను వారికి బోధించుటకు, దేవుని యొక్క ఆజ్ఞలను దృష్టించి మరియు వారు ఎక్కడ నివసించిననూ శాసనములను అనుసరించు పౌరులుగా ఉండుటకు వారి పిల్లలను పెంచు పవిత్ర విధిని కలిగియున్నారు. భర్తలు మరియు భార్యలు —తల్లులు మరియు తండ్రులు —ఈ బాధ్యతల నిర్వహణకు దేవుని యెదుట లెక్క అప్పగించవలసిన వారైయున్నారు.

“కుటుంబము దేవునిచేత నియమింపబడినది. ఆయన నిత్యప్రణాళికకు స్త్రీ మరియు పురుషుని మధ్య వివాహము ఆవశ్యకమైనది. పిల్లలు వివాహ బంధమునందు జన్మించవలెను మరియు పూర్తి విశ్వాసముతో వివాహ ప్రమాణములను గౌరవించు తల్లి మరియు తండ్రిచే పెంచబడవలెను.

ప్రభువైన యేసుక్రీస్తు యొక్క బోధనలపై పునాది వేయబడిన కుటుంబ జీవితములలో సంతోషము మరింత అధికముగా పొందబడు అవకాశము అధికముగా కలదు. విశ్వాస సూత్రములు, ప్రార్థన, పశ్చాత్తాపము, క్షమాపణ, గౌరవము, ప్రేమ, దాతృత్వము, పని మరియు ఆరోగ్యకరములైన, మనోరంజకములైన కార్యక్రమములపై విజయవంతమైన వివాహములు మరియు కుటుంబములు స్థాపించబడి మరియు నిర్వహించబడును. దైవిక ఉద్దేశ్యముతో, తండ్రులు నీతి మరియు ప్రేమతో వారి కుటుంబములపై అధ్యక్షత వహించి మరియు వారి జీవితము యొక్క అవసరతలను అందించి మరియు వారి కుటుంబములను కాపాడవలెను. తల్లులు వారి పిల్లల పోషణకు ప్రాథమికముగా బాధ్యులు. ఈ పవిత్ర బాధ్యతలలో తండ్రులు మరియు తల్లులు సమాన భాగస్తులుగా ఒకరికొకరు సహాయము చేసుకొనుటకు ఉంచబడిరి. అసమర్థత, మరణము లేదా ఇతర సంఘటనలు వ్యక్తిగత సంధానమును అగత్యము చేయును. అవసరమైనప్పుడు ఇతర కుటుంబ సభ్యులు వారి సహకారమును అందించవలెను.

“వ్యక్తులు ఎవరైతే పవిత్రత యొక్క నిబంధనలను, అతిక్రమించెదరో, భార్య భర్తను కానీ లేక భర్త భార్యను కానీ, లేక పిల్లలను దూషించెదరో లేక బాధ్యతలను నిర్వర్తించటంలో విఫలమగుదురో వారు ఒకరోజు దేవుని ఎదుట లెక్క అప్పగించవలసిన వారైయుందురని అట్టి వ్యక్తులను మేము హెచ్చరించుచున్నాము.

మేము ఇంకను కుటుంబముల యొక్క విచ్ఛిన్నములు వ్యక్తులపైన, సమాజములపైన, దేశీయులపైన ప్రాచీన మరియు నవీన ప్రవక్తలచే ప్రవచింపబడిన విపత్తులను తెచ్చునని హెచ్చరించుచున్నాము.

"కుటుంబమును సమాజము యొక్క ప్రాథమిక ప్రమాణముగా గ్రహించి మరియు బలపరుచుటకు రూపొందించబడిన ప్రమాణములను హెచ్చించుమని బాధ్యతగల పౌరులకు మరియు ప్రభుత్వ అధికారులకు మేము పిలుపునిచ్చుచున్నాము" (*Ensign*, Nov. 1995, 102).

# కుటుంబము యొక్క నిర్మాణము మరియు ఉద్దేశ్యము



## నిర్మాణము

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘములో కుటుంబము పరిశుద్ధమైనది, కాలము మరియు నిత్యత్వమునందు అతి ముఖ్యమైన సామాజిక విభాగము. దేవుడు తన పిల్లలకు సంతోషమును తెచ్చుటకు, ప్రేమపూరిత వాతావరణములో ఖచ్చితమైన




సూత్రాలు నేర్చుకొనుటకు వారికి సాధ్యపరచుటకు, నిత్యజీవము కొరకు వారిని సిద్ధము చేయుటకు కుటుంబాలను స్థాపించెను.

సువార్త సూత్రములను బోధించుటకు, నేర్చుకొనుటకు, మరియు అన్వయించుటకు గృహము సమున్నత స్థానము. ఇక్కడ వ్యక్తులు ఆహారము, దుస్తులు, నివాసము, మరియు వారికి కావలసిన ఇతర అవసరతలను సమకూర్చుట నేర్చుకొందురు. తండ్రి మరియు తల్లి సమాన భాగస్తులుగా, ప్రతి కుటుంబ సభ్యునికి క్రిందివిధముగా సహాయపడవలెను:

- సత్యమును వెదకి దేవునియందు విశ్వాసమును అభివృద్ధి చేసుకొనుట.

- పాపములకు పశ్చాత్తాపపడి, పాపపరిహారార్థమై బాప్తీస్మమును పొంది, యేసుక్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము యొక్క ఒక సభ్యుడవై, పరిశుద్ధాత్మను పొందుట.
- దేవుని ఆజ్ఞలకు విధేయులగుట, శ్రద్ధతో లేఖనములను ధ్యానించి, ప్రతిదినము వ్యక్తిగత ప్రార్థనను సమర్పించి, మరియు ఇతరులకు సేవచేయుట.
- ఇతరులతో సువార్తను పంచుకొనుట.
- ఎండోమెంటును పొందుట మరియు నిత్యత్వము కొరకు యోగ్యమైన సహచరిణితో దేవాలయములో వివాహము జరిగించుకొని కుటుంబము కొరకు ఒక ఆనందమయ గృహమును



నిర్మించి, ప్రేమ మరియు త్యాగముతో కుటుంబమునకు సహకరించుట.



- గతించిన పూర్వీకుల గూర్చి సమాచారమును వెదకి, మరియు వారికొరకు దేవాలయపు విధులు జరిగించుట.
- ఆత్మీయ, సామాజిక, శారీరక మరియు మానసిక ఆరోగ్యము కొరకు అవసరమైన పోషణను అందించుట.

తండ్రి కుటుంబముపై అధ్యక్షత్వము వహించును, పిల్లలకు బోధించుటకు మరియు కుటుంబానికి జీవిత నిత్యవసరాలను సమకూర్చుటకు బాధ్యతను కలిగియున్నాడు. సంఘములో యోగ్యత మరియు అర్హతగల తండ్రి యాజకత్వమును కలిగియుండటానికి అవకాశమును కలిగియున్నాడు, అది దేవుని నామములో పనిచేయటానికి శక్తియు మరియు అధికారమైయున్నది. ఈ శక్తి మరియు అధికారముతో, తండ్రి తన కుటుంబము యొక్క యాజకత్వపు నాయకుడగును. అతడు తన కుటుంబము పరలోకపు తండ్రి సన్నిధికి తిరిగి చేరుకొనుటకు సిద్ధపడుటలో ముందుండి నడిపించును. అతడి భార్య అతనికి అతి ముఖ్యమైన సహచరి, భాగస్వామి, మరియు సలహాదారు. భర్త మరియు భార్య కుటుంబమును మరియు గృహమును ప్రభావితము చేయు అన్ని విషయములందునూ కలిసి సలహా ఇచ్చుకొనవలెను.

తండ్రి తన కుటుంబ ఆత్మీయ అవసరాలను సమకూర్చవలెను. అతడు వారికి యేసుక్రీస్తు యొక్క సువార్త బోధింపబడునట్లు చూడవలెను మరియు వారు దేవుని ఆజ్ఞలకు విధేయులగుటకు వారిని ప్రోత్సహించుటకు

వారికి సహాయపడుటకు తాను చేయగలిగినదంతయూ చేయవలెను. యాజకత్వము గల ఒక తండ్రి తన కుటుంబ సభ్యులను దీవించగలడు మరియు వారి ఆత్మీయ అవసరతల కొరకు సమకూర్చగలడు. సరియైన యాజకత్వపు అధికారముచే మరియు అతని యాజకత్వపు *నాయకుని చే అధికారము ఇవ్వబడి,* ఒక తండ్రి క్రింది వాటిని చేయగలడు:

1. పిల్లలను దీవించి నామకరణము చేయును.
2. పిల్లలకు (మరియు ఇతరులకు) బాప్తిస్మమిచ్చును.
3. పిల్లలను (మరియు ఇతర) సంఘ సభ్యులను నిర్ధారించి పరిశుద్ధాత్మను వారికి అనుగ్రహించును.
4. తన కుమారులపై (మరియు ఇతరులపై) యాజకత్వమును దయచేయును మరియు యాజకత్వములోని కార్యాలయములకు వారిని నియమించును.
5. సంస్కారమును ఆశీర్వదించి అందించును.
6. సమాధులను ప్రతిష్ఠించును.

*తన యాజకత్వపు నాయకుని నుండి అధికారమును పొందనప్పుడు,* మెల్కీసెదెకు యాజకత్వముగల తండ్రి తన కుటుంబము మరియు ఇతరులు అనారోగ్యములో ఉన్నప్పుడు తైలమును అభిషేకించి దీవించగలడు మరియు అవసరము ఎదురైన ఇతర సమయములందు వారికి ప్రత్యేక దీవెనలనివ్వగలడు. (యాజకత్వపు విధులు మరియు దీవెనలు నెరవేర్చుటపై సూచనల కొరకు ఈ మార్గసూచికలోని 18–25 పేజీలను చూడుము.)

ఈ మూడు ముఖ్యమైన బాధ్యతలలో తన కుటుంబము ఉత్సాహముతో లీనమగునట్లు తండ్రి చూడవలెను:

1. వ్యక్తిగత మరియు కుటుంబపు ఆత్మీయ మరియు భౌతిక సిద్ధపాటు.
2. సువార్తను పంచుట.
3. మృతులు మరియు సజీవుల కొరకు కుటుంబ చరిత్ర మరియు దేవాలయ విధులు.

తల్లి తన భర్తకు సమాన భాగస్వామి మరియు సలహాదారు అయి ఉన్నది. దేవుని యొక్క చట్టములను వారి పిల్లలకు బోధించుటకు ఆమె అతనికి సహాయపడును. ఒకవేళ గృహములో తండ్రిలేని యెడల, కుటుంబముపై తల్లి అధ్యక్షత్వము వహించును.

ఉద్దేశమునందు తండ్రి మరియు తల్లి తప్పనిసరిగా ఒక్కటియై యుండవలెను. మన పరలోకపు తండ్రి వద్దకు తిరిగి చేరుటకు కుటుంబ సభ్యులందరిని సిద్ధపరచుట వారి లక్ష్యము కావలెను. ఈ లక్ష్యమువైపు వారు పనిచేయుచున్నప్పుడు వారు ఏకము చేయబడియుండవలెను. తండ్రులు తల్లులు తమ కుటుంబాలకు బోధించుట మరియు శ్రద్ధ తీసుకొనుటలో సహాయపడుటకు ప్రభువు సంఘమును స్థాపించెను.

పిల్లలు కుటుంబములోనికి వచ్చినప్పుడు, తల్లిదండ్రులైన వారు వారిని ప్రేమించాలి,

సువార్త యొక్క సత్యములను వారికి బోధించవలెను, మరియు నీతిగల జీవనముచేత మాదిరులుగా ఉండవలెను. పిల్లలు దేవుని ఆజ్ఞలను నేర్చుకొని పాటించవలెను. వారు తమ తల్లిదండ్రులను గౌరవించి విధేయులుగా ఉండవలెను.

యేసుక్రీస్తు యొక్క సువార్తను జీవించు కుటుంబములు మరియు వ్యక్తులపై సంఘము యొక్క బలము ఆధారపడియున్నది. ఒక కుటుంబము సువార్త యొక్క దీవెనలను ఎంత చక్కగా ఆనందించుదురనేది తండ్రులు తల్లులు జన్మనిచ్చినవారిగా వారి బాధ్యతలను ఎంత బాగా గ్రహించితిరో మరియు నిర్వర్తించుదురను దానిపై ఆధారపడియున్నది. తండ్రులు తల్లులను ముంచివేయు లేక వారిని నిరుత్సాహపరచు లేక ముఖ్యమైన బాధ్యతలను అశ్రద్ధ చేయుటకు కారణమగు కార్యములు లేదా బాధ్యతలను ఇచ్చుటకు సంఘము ఎన్నడూ ఉద్దేశించదు.

## ఉద్దేశము

మన పరలోకపు తండ్రి మనలను ప్రేమించుచున్నారు కనుక, ఆయనవలె మనము ఉన్నత స్థితిని పొందవలెనని ఆయన మనలను కోరుచున్నారు. మనకు సహాయపడుటకు, సత్యము యొక్క దైవిక శాసనముల ఆధారముగా ఆయన మనకు ఒక ప్రణాళికనిచ్చెను. ఎవరైతే ఆ ప్రణాళికను నేర్చుకొని మరియు దానిని విశ్వాసముగా అనుసరింతురో వారు ఒక దినమున మన పరలోకమందున్న తండ్రివలె మారెదరు మరియు ఆయన జీవించుచున్న జీవితమును పోలిన జీవితమును ఆనందింతురు.

ప్రణాళికలో భాగము మనము పరలోకమును విడిచి భూమిమీదకు వచ్చుట. ఇక్కడ మనము భౌతిక శరీరమును పొంది, అనుభవాల ద్వారా నేర్చుకొని, దేవుని సన్నిధిలో తిరిగి వశించుటకు మనలను మనము యోగ్యులుగా నిరూపించుకొనవలెను. ఆయన శాసనములను పాటించుటకు స్వతంత్రముగా ఎన్నుకొనుట ద్వారా మనలను మనము నిరూపించుకొందుము. (అబ్రాహాము 3:23–25; 2 నీఫై 2:27 చూడుము.)

ఆయనతో జీవితము కొరకు మనలను మనము సిద్ధపరచుకొనుటకు సహాయపడుటకై, మన పరలోకపు తండ్రి మనలను కుటుంబాలుగా ఏర్పాటుచేసెను. పరిశుద్ధ విధులు మరియు నిబంధనల ద్వారా, మన కుటుంబాలు శాశ్వతముగా ఏకము చేయబడగలవు.

# గృహమునందు సువార్తను బోధించుట



## దయ మరియు ప్రేమతో పిల్లలకు బోధించుట

సువార్తను వారి పిల్లలకు బోధించమని ప్రభువు తల్లిదండ్రులను ఆజ్ఞాపించెను. ఆయన చెప్పెను:

"సీయోనులో లేదా ఏదైనా నిర్వహించబడుచున్న దాని యొక్క స్టేకునందలి తల్లిదండ్రులు తమకు కలిగిన పిల్లలకు, పశ్చాత్తాపము యొక్క సువార్తను, జీవించుచున్న దేవుని యొక్క కుమారుడైన క్రీస్తునందు విశ్వాసమును, బాప్తీస్మము మరియు చేతులుంచుట ద్వారా పరిశుద్ధాత్మ వరమును గూర్చి వారికి ఎనిమిది సంవత్సరముల వయస్సున్నప్పుడు బోధించనిచో, ఆ పాపము తల్లిదండ్రుల యొక్క తలలపై ఉండును.

"సీయోను లేదా ఏదైనా నిర్వహించబడుచున్న దాని యొక్క స్టేకునందలి నివాసులకు ఇది ఒక శాసనమగును.

"ఎనిమిది సంవత్సరాల వయస్సప్పుడు వారి పిల్లలు వారి పాపముల పరిహారార్థమై బాప్తీస్మము పొందుదురు, మరియు చేతులు ఉంచుట ద్వారా పరిశుద్ధాత్మను పొందుదురు.

"మరియు వారు తమ పిల్లలకు ప్రార్థించమని మరియు దేవుని యెదుట క్రమముగా నడువుమని కూడ బోధించవలెను. (సి మరియు ని 68:25–28).

"(వారి పిల్లలను) ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుటకు" (ఎఫెసీయులకు 6:4) అపొస్తలుడైన పౌలు

యొక్క సలహాను జ్ఞాపకముంచుకొనుచు, తల్లిదండ్రులు దయ మరియు ప్రేమతో పెంచవలెను.

## కుటుంబ లేఖన అధ్యయనము

ఏ శాసనములపై ఆ దీవెన ఆధారపడియుండునో ఆ శాసనములను పాటించుట ద్వారా మాత్రమే మనము మన పరలోకపు తండ్రివలె మారగలిగి మరియు ఆయన జీవితమును పోలిన జీవితమును ఆనందించగలము (సి మరియు ని 130:20–21 చూడుము). ఆ శాసనముల ద్వారా జీవించగలుగుటకు ముందు అవి ఏమిటో మనము తెలుసుకొనవలెను. "అజ్ఞానములో రక్షింపబడుట ఒక నరునికి అసాధ్యము" (సి మరియు ని 131:6 చూడుము).

యేసుక్రీస్తు మన నాయకుడు మరియు శాసనమిచ్చువాడు. ఆయన మార్గమును మరియు మనము పాటించవలసిన శాసనములు ఎరిగియున్నాడు, మరియు ఆయన మనందరిని ఆయనను వెంబండించుమని ఆహ్వానించెను. ఆయన చెప్పెను, "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6). మన పరలోకపు తండ్రివలె మారుటకు మరియు ఆయన యొద్దకు తిరిగి చేరుటకు మనము యేసు క్రీస్తు యొక్క బోధనలను తప్పక ఎరిగి మరియు వాటిని అనుసరించవలెను. యేసుక్రీస్తు యొక్క జీవితము, బోధనలు, మరియు ఆజ్ఞలను అభ్యసించుటకు సహాయపడుటకై మనకు లేఖనములు కలవు.

సంఘము లేఖనములుగా అంగీకరించు నాలుగు గ్రంథములేవనగా బైబిలు, మోర్మన్ యొక్క గ్రంథము, సిద్ధాంతము మరియు నిబంధనలు మరియు గొప్ప వెలగల ముత్యము. సువార్త యొక్క శాసనములు మరియు ప్రమాణములచే మనము కొలవగలిగే సమస్త ఆలోచనలు, క్రియలు మరియు బోధనలను అవి వివరించును. అవి యేసుక్రీస్తు యొక్క జీవితము మరియు బోధనలను గూర్చి మనము తెలుసుకొనుటకు సహాయపడును మరియు దేవునియందు విశ్వాసము కలిగియుండి మరియు ఆయన ఆజ్ఞలను పాటించిన ప్రజల మాదిరులను ఇచ్చును.

యేసు మనలను లేఖనములు వెదకి ధ్యానించుమని బోధించెను (యోహాను 5:39; 3 నీఫై 23:1; సి మరియు ని 88:118 చూడుము).

ప్రభువు బోధనలను అభ్యసించి మరియు అనుసరించుటకు ప్రతిదినము కుటుంబములు లేఖనములను కలిసి చదవవలెను. లేఖనములను చదివి చర్చించుటకు తల్లిదండ్రులైనవారు ఒక నిర్ధిష్ట సమయమందు వారి కుటుంబములను



ఒకటిగా కూడుకొనునట్లు చేయవలెను. చదువగలిగిన ప్రతి కుటుంబ సభ్యుడూ లేఖనములను చదువుటకు ఒక అవకాశమును కలిగియుండవలెను.

లేఖన పఠన ప్రారంభమునకు ముందు ఒక కుటుంబ సభ్యుడు ప్రార్థనను చేసి చదివిన దానిని గ్రహించి దాని గూర్చి సాక్ష్యమును పొందుటకు ప్రతి ఒక్కరిని దీవించమని పరలోకపు తండ్రిని కోరవచ్చు. కుటుంబములు వారి కుటుంబ ప్రార్థనను లేఖన పఠనము తరువాత కలిగియుండుటకు కోరవచ్చు.

కుటుంబములు లేఖనములను పఠించి ధ్యానించినప్పుడు, వారు రక్షకునివలె అగుటకు కోరుకొందురు మరియు వారి జీవితములలో గొప్ప సంతోషమును మరియు శాంతిని కనుగొందురు.

## వ్యక్తిగత మరియు కుటుంబ ప్రార్థనలు

ప్రార్థన ద్వారా మన పరలోకపు తండ్రితో మాట్లాడుట మనలో ప్రతి ఒక్కరూ నేర్చుకొనవలెను. ఆయన మనలను ప్రేమించుచున్నాడు మరియు ఆయనతో మాటలాడవలెనని మనలను కోరుచున్నాడు. మన ఆశీర్వాదములను గూర్చి ఆయనకు కృతజ్ఞతలు తెల్పి మరియు ఆయన సహాయము మరియు నడిపింపు కొరకు అడుగుమని ఆయన మనలను కోరుచున్నాడు. మనము అడిగినప్పుడు ఆయన మనకు సహాయము చేయును. మనము మోకరిల్లినప్పుడు, కూర్చున్నప్పుడు, లేక నిలబడినప్పుడు చాలా వరకు మన తలలు వంచి మరియు మూయబడిన కళ్లతో ప్రార్థనలు అర్పించబడును.

మనము ప్రార్థించునప్పుడు నాలుగు ముఖ్యమైన సూత్రములను గుర్తుంచుకొనుట అవసరము:

1. మన పరలోకమందున్న తండ్రితో మాట్లాడుచూ మన ప్రార్థనలను ప్రారంభించెదము: "పరలోకమందున్న మా తండ్రీ . . ."
2. ఆయన మనకు అనుగ్రహించిన ఈవుల కొరకు మనము మన పరలోకమందున్న తండ్రికి కృతజ్ఞతలను తెల్పెదము: "మేము మీకు కృతజ్ఞతలను తెల్పుచున్నాము . . ."
3. మనకు అవసరమైన సహాయము కొరకు మనము ఆయనను అడిగెదము: "మేము మిమ్ములను అడుగుచున్నాము. . ."
4. రక్షకుని నామములో మన ప్రార్థనను మనము ముగించెదము: "యేసుక్రీస్తు నామములో, ఆమేన్."

మన ప్రార్థనలు ఎల్లప్పుడూ ఈ మొత్తము నాలుగు మెట్లను అనుసరించనక్కరలేదు,



కాని వాటిని మనసునందుంచుకొనుట ప్రార్ధనను నేర్చుకొనుటకు మనకు సహాయము చేయును. మనము మొదటి మరియు అఖరి మెట్లతో మన ప్రార్ధనలను ఎల్లప్పుడూ ప్రారంభించి మరియు ముగించెదము కానీ మనము మధ్యన చెప్పుకొనునది మనము ఏది ముఖ్యమైనదని భావించుదుమో దానిపై ఆధారపడియున్నది. కొన్ని సమయాలలో, మన ప్రార్ధనలో అధిక భాగము పరలోకపు తండ్రిని సన్నుతించుటపై గడపవలెనని మనము కోరుకొందుము. ఇతర సమయాలలో, సహాయము కొరకు అడుగుటకై మన ప్రార్ధనల అధిక భాగము గడపవలెనని కోరుకొనవచ్చు.

## వ్యక్తిగత ప్రార్ధనలు

పతి ఉదయము మరియు సాయంత్రము కనీసము ఒక పర్యాయము ప్రతి వ్యక్తి ప్రార్థించవలెను. తల్లిదండ్రులు వారి పిల్లలు మాట్లాడుట ప్రారంభించిన వెంటనే వారిని వ్యక్తిగత ప్రార్ధనలను అర్పించుమని బోధించవలెను. తల్లిదండ్రులు వారితో మోకరించి ఎట్లు ప్రార్థించవలెనో మరియు ఒకే సమయమందు ఒక వచనమును తిరిగి ఉచ్చరించుట ద్వారా పిల్లలకు బోధింపగలరు. అనతి కాలములోనే పిల్లలు వారి స్వంత ప్రార్ధనలను అర్పించగలుగుతారు.

## కుటుంబ ప్రార్ధనలు

ప్రతీ కుటుంబము అనుదిన కుటుంబ ప్రార్ధనను కలిగియుండవలెను. కుటుంబమంతయూ కలిసి మోకరించినప్పుడు, కుటుంబ పెద్ద ప్రార్ధనను అర్పించును లేదా ఒక కుటుంబ సభ్యుని దానిని చేయుమని కోరును. ప్రతి ఒక్కరూ ప్రార్ధన సమర్పించుటకు ఒక కమమైన అవకాశమును కలిగియుండవలెను. చిన్న పిల్లలు తల్లిదండ్రులు వారికి సహాయపడుచుండగా వారి వంతును తీసుకొనవచ్చు. పిల్లలకు ఎట్లు ప్రార్థించవలెనో బోధించుటకు, మరియు దేవునియందు విశ్వాసము, నమ్రత, మరియు ప్రేమవంటి సూత్రములను బోధించుటకు కుటుంబ ప్రార్ధనా సమయము ఒక అద్భుతమైన సందర్భము.



## ప్రత్యేక ప్రార్ధనలు

తల్లిదండ్రులు వారి పిల్లలకు దేవుడు ఎల్లప్పుడూ వారి ప్రార్ధనలను వినటానికి సిద్ధముగా ఉన్నారని బోధించవలెను. వారి ప్రతి దిన వ్యక్తిగత మరియు కుటుంబ ప్రార్ధనకు అదనముగా ప్రత్యేక సహాయము అవసరమైనప్పుడు లేదా కృతజ్ఞతలు వ్యక్తపరచవలెనని కోరినప్పుడు వారు ఏ సమయమందైననూ ప్రార్థించవచ్చు.

### ఆహారమును దీవించుట

తల్లిదండ్రులు తమ కుటుంబ సభ్యులు వారి ఆహారమును గూర్చి దేవునికి కృతజ్ఞతలు తెల్పి మరియు వారు భుజించకమునుపు ఆయన దాని దీవించుమని అడుగుట నేర్చుకొనునట్లు చూడవలెను. దీవెనలు సమర్పించుటయందు ప్రతీ వ్యక్తి, చిన్న పిల్లలు కూడా వారి వంతును ఉపయోగించుకొనవలెను. ఆహారముపై దీవెన కొరకు ప్రార్థన చేయుట తల్లిదండ్రులు మరియు పిల్లలు పరలోకపు తండ్రికి కృతజ్ఞతలు కలిగియుండుట నేర్చుకొనుటకు సహాయపడును.



## కుటుంబ గృహ సాయంకాలము

కుటుంబ గృహ సాయంకాలము కొత్తగా వివాహము చేసుకొనిన దంపతులకు, పిల్లలు గల తల్లిదండ్రులకు, పిల్లలు గల ఒంటరి తల్లిదండ్రులకు, ఇంటివద్ద పిల్లలు లేని తల్లిదండ్రులకు, గృహ సాయంకాలపు గుంపులలోని ఒంటరి యుక్త వయస్కులను కలిపి ప్రతి ఒక్కరికి అవసరమైనది. ప్రతిఒక్కరు, వారి పరిస్థితులతో సంబంధం లేకుండా ఈ కుటుంబ గృహ సాయంకాలమును నిర్వహించుట ద్వారా దీవించబడుదురు. సంఘము సోమవారపు సాయంత్రమును కుటుంబములు కుటుంబ గృహ సాయంకాలము కొరకు కలిసికొనుటకై ఇతర కార్యక్రమములకు దూరముగా ఉంచినది.



ప్రథమ అధ్యక్షత్వము ఇట్లు చెప్పెను: "మీరు ప్రభువు సలహాను అనుసరించి మరియు క్రమము తప్పక కుటుంబ గృహ సాయంకాలమును నిర్వహించినట్లయితే మీకు గొప్ప ఆశీర్వాదములను మేము వాగ్దానము చేయుచున్నాము. సంఘములోని తల్లిదండ్రులు వారి పిల్లలకు సువార్త సూత్రములను బోధించి మరియు మాదిరులను కనపరచు వారి బాధ్యతను అంగీకరించునట్లు మేము ఎడతెగక ప్రార్థించుచున్నాము. ఈ అతి ప్రధాన బాధ్యతలందు మీరు శ్రద్ధ కలిగియుండుటకు దేవుడు మిమ్ములను దీవించును గాక" ("Message from the First Presidency," *Family Home Evening Resource Book* [1983], iv).

కుటుంబ గృహ సాయంకాలమునందు తన కుటుంబ గోత్రజనకునిగా, తండ్రి అధ్యక్షత వహించును. తండ్రి లేనియెడల తల్లి అధ్యక్షత వహించును. గృహ సాయంకాలమును తల్లిదండ్రులు నిర్వహించెదరు లేదా నిర్వహించటానికి ఒక కుటుంబ సభ్యుడిని

నియమించుదురు. వారు పాఠమును బోధించెదరు లేక బోధించటానికి తగినంత పెద్ద పిల్లలకు బోధించటాన్ని అప్పగించెదరు. తగినంత పెద్దవారైన ప్రతి ఒక్కరు పాల్గొనటానికి అవకాశములను కలిగియుండవలెను.చిన్న పిల్లలు సంగీతమును నడిపించుట, లేఖనాలను వ్యాఖ్యానించుట, ప్రశ్నలకు జవాబిచ్చుట, చిత్రములను పట్టుకొనుట, అల్పాహారములను అందించుట మరియు ప్రార్థించుట వంటి విధానములలో సహాయపడగలరు.

కుటుంబ గృహ సాయంకాలము కొరకు సూచించబడిన నమూనా:

- ప్రారంభ కీర్తన (కుటుంబముచేత)
- ప్రారంభ ప్రార్థన (కుటుంబ సభ్యునిచేత)
- కవిత్వము లేక లేఖన పఠనము (కుటుంబ సభ్యునిచేత)
- పాఠము (తండ్రి, తల్లి, లేక పెద్ద బిడ్డచేత)
- ప్రోత్సాహకార్యక్రమము (ఒక కుటుంబ సభ్యునిచేత మరియు కుటుంబ సభ్యులందరు పాల్గొనుటతో నడిపించబడును)
- ముగింపు పాట (కుటుంబము చేత)
- ముగింపు ప్రార్థన (ఒక కుటుంబ సభ్యునిచేత)
- అల్పాహారములు

అనేక ఇతర విధాలుగా ఒక కుటుంబము కుటుంబ గృహ సాయంకాలమును జరపగలదు. కుటుంబమును ఒకటిగా తెచ్చునది, ఒకరిపై ఒకరి ప్రేమను బలపరచునది, పరలోకపు తండ్రికి చేరువగుటకు వారికి సహాయపడునది, మరియు నీతిగా జీవించుటకు వారిని ప్రోత్సహించే ఏ ప్రోత్సాహకార్యక్రమమైననూ కుటుంబ గృహ సాయంకాలము కాగలదు. అటువంటి ప్రోత్సాహకార్యక్రమములకు ఉదాహరణలుగా లేఖనములను పఠించుట, సువార్తను చర్చించుట, సాక్ష్యములను పంచుట, సేవా కార్యకమమును చేయుట, కలిసి పాడుట, వనభోజనములకు వెళ్లుట, ఒక కుటుంబ క్రీడను ఆడుట, మరియు దూరప్రయాణము వంటి వాటిని కలుపవచ్చును. కుటుంబ గృహ సాయంకాలములన్నియు ప్రార్థనను కలిగియుండవలెను.

కుటుంబ గృహ సాయంకాల పాఠములు లేఖనములు; కడవరి దిన ప్రవక్తల బోధనలు, ప్రత్యేకముగా సర్వసభ్య సమావేశ ప్రసంగములు; మరియు వ్యక్తిగత అనుభవములు మరియు సాక్షములపై ఆధారపడియుండగలవు. రక్షకుని యొక్క జననము, జీవితము, బోధనలు, మరియు ప్రాయశ్చిత్తముపై అనేక పాఠములు కేంద్రీకరింపబడవలెను. సువార్త సూత్రములు, సువార్త మూలాధారములు, విశ్వాసమునకు యథార్థముగా ఉండుట, యౌవనుల బలము కొరకు, మరియు అనేక విషయాలపై వ్యాసములు మరియు ఇతర సమాచారమును కలిగియున్న సంఘ మాసపత్రికలు కుటుంబ గృహ సాయంకాల పాఠముల యొక్క భాగము కావచ్చును.

గృహ సాయంకాలము కొరకు సూచించబడిన చర్చాంశములు:

- రక్షణ ప్రణాళిక

- యేసు యొక్క జీవితము మరియు బోధనలు
- పశ్చాత్తాపము
- ప్రార్థన
- ఉపవాసము
- బుద్ధివాక్యము
- నీతికై ప్రభువు యొక్క ప్రమాణము
- సంస్కారము యొక్క భావము
- దశమభాగము
- కృతజ్ఞత
- నిజాయితీ
- దేవుని కొరకు భక్తిగల గౌరవము మరియు ఆయన సృష్టియెడల గౌరవము
- బాప్తీస్మము, యాజకత్వ నియామకము, లేక వివాహము కొరకు సిద్ధపడుట
- దేవాలయములో ప్రవేశించుటకు సిద్ధపడుట
- లేఖనములను పఠించుట
- విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుట
- ఇతరులను క్షమించుట
- సాక్ష్యమును పొందుట మరియు పంచుట
- సువార్తను ఇతరులతో పంచుట
- కుటుంబ చరిత్రలను సంగ్రహించుట
- మరణమును గ్రహించుట మరియు అంగీకరించుట
- కుటుంబ సమస్యలను పరిష్కరించుట
- కుటుంబ ఆర్థిక వనరులను నిర్వహించుట
- కుటుంబ ఇంటి పనిని పంచుకొనుట
- సంగీతమును మెచ్చుకొని ఆనందించుట

## సెలవు దినములు మరియు ప్రత్యేక సందర్భములు

క్రిస్టమస్; ఈస్టరు; యాజకత్వపు పునరుద్ధరణ వార్షికోత్సవము, సమావేశములు; మిషను కొరకు ఒక కుటుంబ సభ్యుని ప్రయాణము, లేదా జననము, బాప్తీస్మము, లేక ఒక కుటుంబ సభ్యుని నియామకము వంటి సెలవు దినములు మరియు ప్రత్యేక సందర్భములు సువార్త సత్యములను బోధించుటకు అద్భుతమైన అవకాశములగును.

## దశమభాగము మరియు అర్పణలు



దశమభాగ చట్టమును జీవించమని మరియు వాగ్దానము చేయబడిన దీవెనలకు యోగ్యులుగా ఉండమని ప్రభువు తన జనులకు ఆజ్ఞాపించెను (మలాకీ 3:8–11 చూడుము).

వారి స్వంత దశమభాగమును చెల్లించినప్పుడు దశమభాగము మరియు అర్పణలను గూర్చి

బోధించటానికి ఒక గొప్ప సమయము. పిల్లలు వారి తల్లిదండ్రులు చేయుచున్నది చూచినచో దానిచేత ప్రభావితము చేయబడెదరు. పిల్లలు ఎవరైతే ఖర్చులకు సొమ్మును పొందుదురో వారు దానిపై దశమభాగమును చెల్లించవలెను. ప్రతీ పిల్లవాడు మూడు పెట్టెలను కలిగియుండవచ్చు. ఒకటి దశమభాగము కొరకు, ఒకటి మిషను కొరకు, మరియు ఒకటి డబ్బులు ఖర్చు పెట్టుట కొరకు. పిల్లలు సొమ్ములు పొందిన ప్రతీసారీ, మొదటగా దశమభాగ పెట్టెలో పదియవ భాగము ఉంచుట నేర్చుకొనవలెను, తరువాత కొంత సొమ్ము మిషను పెట్టెలో, మిగిలినది ఖర్చు పెట్టు బ్యాంకులో వేయవలెను.

పిల్లలు దశమభాగమును చెల్లించునప్పుడు, దశమభాగ చీటిని నింపుటను, దానిని కవరులో సొమ్ముతో సహా ఉంచుటను, చివరిగా వారి బిషప్రిక్కులో లేదా బ్రాంచి అధ్యక్షత్వములోని సభ్యునికి ఇచ్చుట లేక పంపుటను తల్లిదండ్రులు వారికి బోధించవలెను. ఒంటరి ప్రాంతములో నివసించుచున్న కుటుంబములు వారి దశమభాగములను వారి ప్రత్యేకించబడిన యాజకత్వపు నాయకునికి అందించవలెను.

## భోజన సమయ చర్చలు

సువార్తను గూర్చి మాట్లాడుటకు భోజన సమయములు మంచి సందర్భములు కాగలవు. సువార్త ప్రశ్నలను అడుగుటకు జవాబిచ్చుటకు చిన్న పిల్లలు ఇష్టపడుదురు. వారికి తెలియనప్పుడు తండ్రి లేక తల్లి క్లుప్తమైన జవాబులు నిచ్చి మరియు సువార్తను బోధించవచ్చు. ప్రతీ భోజనసమయము సువార్త చర్చను కలిగియుండనవసరము లేదు. కానీ వారమునకు రెండు లేక మూడుసార్లు అట్టి చర్చ కుటుంబము సువార్తను అభ్యసించుటకు సహాయపడగలదు.

## నిద్రించు సమయ కథలు

అత్యధికమంది పిల్లలు నిద్రించు సమయ కథలను ఇష్టపడుదురు కనుక, లేఖనములనుండి, సంఘ ప్రచురణలనుండి, లేదా వ్యక్తిగత అనుభవములనుండి కథలను చెప్పుట లేదా చదువుట ద్వారా సువార్తను బోధించుటకు అవి అద్భుతమైన అవకాశమునిచ్చును. నిజాయితీ, పంచుకొనుట, మరియు దయను గూర్చిన కథలు ప్రాముఖ్యమైన సువార్త సూత్రములను బోధించును.

## కలిసి పనిచేయుట



గృహమునందు కుటుంబములు కలిసి పనిచేయుచున్నప్పుడు సువార్తను బోధించుటకు అనేక అవకాశములు కలుగును. ఉదాహరణకు, ఇంటిని శుభ్రపరచుచున్నప్పుడు లేక పెరటిలో లేదా తోటలో పనిచేయుచున్నప్పుడు, తల్లిదండ్రులు

సువార్తను గూర్చి మాటలాడు అవకాశముల కొరకు జాగరూకతతో చూడవలెను. సులభమైన జవాబులు ఇచ్చుటకు ఎప్పుడూ సమయము తీసుకొనవలెను. "నీవు మంచి పనివాడివి. పరలోకపు తండ్రి నీయందు గర్వించుచున్నాడని నాకు తెలుసు" లేదా "పరలోకపు తండ్రి చేసిన ఆ అందమైన మబ్బులను చూడు" వంటి మాటలు పిల్లలకు మన పరలోకపు తండ్రికి కృతజ్ఞతలు తెల్పు భావనలను మరియు ఆయన నిజమైన వాడని నమ్మకమును ఇచ్చును.

## కుటుంబ సభలు

తల్లిదండ్రులు కుటుంబ సభలయందు కుటుంబ సభ్యులను కలిపి సమకూర్చవచ్చును. కుటుంబములు కుటుంబ లక్ష్యములను ఏర్పరచుటకు, కుటుంబ సమస్యలను పరిష్కరించుటకు, ఆర్థిక వనరులను చర్చించుటకు, ప్రణాళికలు చేయుటకు, ఒకరికొకరు సహకరించి మరియు బలపరచుకొనుటకు, సాక్ష్యము చెప్పుటకు, మరియు ఒకరికి ఒకరు ప్రార్థించుటకు ఈ సభలను ఉపయోగించవచ్చు. ఎప్పుడు అవసరమైనను ఈ సభలను నిర్వహించవచ్చు. తల్లిదండ్రులు



ఈ సభలను ప్రతీ ఆదివారము లేదా కుటుంబ గృహ సాయంకాలముతో సంబంధించి జరపుటకు కోరవచ్చును. ఇతరుల అభిప్రాయములు మరియు భావముల కొరకు గౌరవము కుటుంబ సభల విజయానికి ఆవశ్యకము.

## వ్యక్తిగత సంభాషణలు

తల్లిదండ్రులనేకులు క్రమమైన, వ్యక్తిగత సంభాషణలు ప్రతి బిడ్డతో చేయుట వారి పిల్లలకు వారు చేరువగుటకు, వారిని



ప్రోత్సహించుటకు మరియు సువార్తను బోధించుటకు సహాయపడునని కనుగొనిరి. అట్టి సంభాషణలు వ్యవహారికముగా లేక అవ్యవహారికముగా తరచూ నిర్వహించబడవచ్చు.

తల్లి లేక తండ్రి బిడ్డపట్ల ప్రేమను మరియు నమ్మకమును వెల్లడిచేయవలెను, మరియు బిడ్డ అతడు లేక ఆమె ఏ విషయము, సమస్య, లేదా అనుభవమును గూర్చి భావములను వెల్లడిచేయుటకు ఒక అవకాశమును కలిగియుండవలెను. తండ్రి లేక తల్లి పిల్లల సమస్యను మరియు నమ్మకములను

జాగ్రత్తగా ఆలకించి మరియు తీవ్రముగా పరిగణించవలెను. తల్లి లేక తండ్రి మరియు బిడ్డ కలిసి ప్రార్థించుటకు కోరవచ్చు. సంభాషణల యందు ఉత్పన్నమై ఇతర కుటుంబ సభ్యులను చేర్చు సమస్యలు తరువాత కుటుంబ గృహ సాయంకాలములో పరిష్కరింపబడవచ్చు.

## కుటుంబ ప్రోత్సాహకార్యక్రమములు

తల్లిదండ్రులు కుటుంబము మొత్తము కలిసి పనులు చేయు సమయములను తరచుగా ప్రణాళిక చేయవలెను. వన భోజనములు, బసచేయుట, కుటుంబ కార్యములు, గృహము మరియు పెరటి పని, ఈత కొట్టుట, గెంతుట, మరియు ఆరోగ్యకరమైన చలనచిత్రములు మరియు ఇతర వినోద కార్యములు కుటుంబములు ఆనందించగల అనేక ప్రోత్సాహకార్యక్రమములలో కొన్ని. ప్రోత్సాహ కార్యకమములను కలిసి ఆనందించు కుటుంబము గొప్ప ప్రేమ మరియు ఐక్యతను అనుభవించును. పిల్లలు వారి తల్లిదండ్రులతో మరింత సాన్నిహిత్యమును అనుభవించినప్పుడు వారిని మరింత ఇష్టపూర్వముగా విని అనుసరించెదరు. తల్లిదండ్రులు సువార్తను మరింత ప్రభావ వంతముగా బోధించగలుగుదురు.



# కుటుంబ బాధ్యతలను నెరవేర్చుట



క్రీస్తు నొద్దకు వచ్చుటకు జనులందరికి సహాయపడుట ప్రభువు యొక్క సంఘ లక్ష్యమై యున్నది. వారీలాగు చేసినప్పుడు కుటుంబములు ఈ లక్ష్యము నెరవేర్చుటకు సహాయపడగలవు:

1. వారి స్వంత ఆత్మీయ మరియు శారీరక అవసరాల కొరకు సమకూర్చుము మరియు ఇతరుల అవసరాలను తీర్చుటకు సహాయపడుము.
2. సువార్తను ఇతరులతో పంచుము.
3. కుటుంబ సభ్యులు దేవాలయ విధులను పొందునట్లు చూడుము మరియు చనిపోయిన వారి పితరులకు ఈ దీవెనలను అందించుటకు సహాయపడుము.

## ఆత్మీయ మరియు భౌతిక అవసరతలు

### ఆత్మీయ అవసరతలు

ఈ మార్గసూచికలోని ముందు భాగమైన "గృహమునందు సువార్తను బోధించుట," వారి ఆత్మీయ అవసరాల కొరకు కుటుంబాలు ఏవిధముగా సమకూర్చగలవో సమాచారమును కలిగియున్నది.

### భౌతిక అవసరతలు

కుటుంబములు స్వశక్తిపై ఆధారపడువారిగా మారవలెను ఆవిధముగా వారు తమ స్వంత భౌతిక అవసరాలకు సిద్ధపరచుకొని మరియు ఇతరులకు సహాయపడగలరు. స్వశక్తిపై ఆధారపడువారిగా ఉండుటకు, కుటుంబములు పనిచేయుటకు తప్పక

సమ్మతించవలెను. పని శారీరక, మానసిక లేక ఆత్మీయ ప్రయత్నము. ఇది నెరవేర్పు, సంతోషము, స్వగౌరవము మరియు శ్రేయస్సుల యొక్క మూలము. తల్లిదండ్రులు స్వశక్తిపై ఆధారపడువారిగా ఉండుటకు ప్రయత్నించవలెను మరియు వారి పిల్లలు ఆవిధముగా ఉండుటకు బోధించవలెను. స్వశక్తిపై ఆధారపడువారిగా ఉండుట అవసరాలలో ఉన్నవారికి సహాయపడుటకు వారికి సాధ్యపరచును.

తండ్రులు జీవితము యొక్క నిత్యవసరములను సిద్ధపరచుటకు, మరియు వారి కుటుంబములకు రక్షణ కల్పించుటకు బాధ్యులు. తల్లులు ప్రాథమికముగా వారి పిల్లల పోషణకు బాధ్యులు. కుటుంబము పరిశుభ్రమైన ఇల్లు, ఆరోగ్యవంతమైన ఆహారము, దుస్తులు, ఆరోగ్య దంత సంరక్షణ, విద్యావకాశములు కలిగియుండులాగున మరియు ఆర్థిక వనరులను నిర్వహించుటలో సూచనలు మరియు సాధ్యమైనచో, కొన్నిరకాల వారి స్వంత ఆహారమును ఎట్లు పెంచవలెనో తర్ఫీదును పొందుటను తల్లిదండ్రులు పర్యవేక్షించవలెను. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆహారమును ఎట్లు సిద్ధపరచవలెనో మరియు తరువాత ఉపయోగించటానికి దానిని ఎట్లు జాగ్రత్త చేయవలెనో బోధించవలెను.

తల్లిదండ్రులు ఈ శారీరక అవసరతలను సమకూర్చుట కొరకు కష్టపడి పనిచేయుటకు సమ్మతించవలెను, “మరియు మీ పిల్లలు వారు ఆకలితో లేక దిగంబరముగా ఉండుటను మీరు అనుమతించరు” (మోషైయ 4:14 చూడుము). తల్లిదండ్రులు అనారోగ్యము, ఆపద, నిరుద్యోగము లేక ఇతర కష్టసమయములందు కుటుంబ అవసరతలను సమకూర్చుటకు ప్రణాళిక చేసి సిద్ధపడవలెను. తన కుటుంబము యొక్క శారీరక అవసరతలను సమకూర్చుటలో తండ్రికి కష్టమైన యెడల మరియు ఇతర కుటుంబ సభ్యులు సహాయపడలేని యెడల, యాజకత్వపు నాయకుల ద్వారా అతడు సహాయమును వెదకవచ్చు.

పిల్లలు వారి తల్లిదండ్రుల పనిలో సహాయపడుట, పాఠశాలలో బాగా చదువుట, వారి దుస్తులు మరియు ఇతర వస్తువులను భద్రత తీసుకొనుట, వారిని మరియు వారి గృహములను పరిశుభ్రముగా ఉంచుట, మరియు మంచి ఆరోగ్యమును కలిగియుండుట ద్వారా వారి కుటుంబముల యొక్క శారీరక అవసరముల కొరకు సమకూర్చుటకు సహాయపడగలరు.

కుటుంబ సభ్యులు చదువుట, వ్రాయుటకు వారి సామర్థ్యమును మెరుగుపరచుకొనవలెను, మరియు ప్రాథమిక అంకగణితమును చేయవలెను, జ్ఞానము మరియు మెరుగుపరచబడిన నైపుణ్యములను సంపాదించుటకు ప్రతి అవకాశమునుండి ప్రయోజనమును పొందవలెను. వారు బుద్ధివాక్యమును అనుసరించవలెను మరియు ఆరోగ్యకరమైన ఆహారములను భుజించవలెను. సాధ్యమైన యెడల, కుటుంబములు సంవత్సరమునకు సరిపడునట్టివి లేదా ప్రాణమును కాపాడుటకు అవసరమగు ప్రాథమిక

వస్తువులను వీలైనంత ఎక్కువ నిలువవుంచుకొనవలెను. కుటుంబ సభ్యులు అనవసరమైన అప్పును మానవలెను. భవిష్యత్తు కొరకు పొదుపు చేయవలెను, వారి బాధ్యతలన్నిటినీ నెరవేర్చవలెను, వృధా చేయుట మానివేయుచు, వారి వనరులను తెలివిగా ఉపయోగించవలెను.

తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇతరులతో పంచుకొనుటను బోధించవలెను. వారు ఎంత తక్కువ కలిగియున్నారని లక్ష్యపెట్టకుండా ఇంచుమించు ప్రతి ఒక్కరూ ఎంతో కొంత ఇవ్వగలరు. అవసరతలలో ఉన్నవారికి సహాయపడుటకు ప్రతి నెల ఉపవాసము చేసి మరియు ఉపవాస అర్పణను కానుకగా ఇచ్చుట ఒక మార్గమైయున్నది. అది ఆకలిగొనిన వారికి ఆహారమిచ్చుటకు, గృహము లేని వారికి నీడ కల్పించుటకు, దిగంబరులకు వస్త్రమిచ్చుటకు, బాధలలో ఉన్నవారిని విమోచించుటకు ఉపయోగించబడును. మనము ఇతరులకు సహాయము చేసినప్పుడు ప్రభువు కొరకు మన ప్రేమను కనుపరచెదము. ఆయన చెప్పెను, "మిక్కిలి అల్పుడైన ఈ నా సహోదరులలో, ఒకనికి మీరు చేసితిరి గనుక మీరు నాకు చేసితిరి" (మత్తయి 25:40).

## సువార్తను పంచుట

సంఘము యొక్క ప్రతి సభ్యుడూ ఇతరులతో సువార్తను పంచు బాధ్యతను కలిగియున్నాడని ప్రభువు తన కడవరి-దిన ప్రవక్తల ద్వారా బోధించెను. "హెచ్చరించబడిన ప్రతీ మనుష్యుడు తన పొరుగు వానిని హెచ్చరించు బాధ్యతను కలిగియున్నాడు"



(సి మరియు ని 88:81 చూడుము). మోర్మన్ యొక్క గ్రంథములోని ప్రవక్తయైన ఆల్మా, మనము బాప్తీస్మము పొందినప్పుడు, "అన్ని సమయములలో మరియు అన్ని విషయములలో మరియు అన్ని స్థలములలో దేవునికి సాక్షులుగా నిలబడుటకు ఇష్టపడవలెను" (మోషైయ 18:9) అని వివరించెను.

కుటుంబ సభ్యులు వారి బంధువులు, మిత్రులు, మరియు ఇరుగుపొరుగు వారు యేసుక్రీస్తు యొక్క సువార్తను మరియు అది వారి జీవితములలోనికి తెచ్చు దీవెనలను గూర్చి నేర్చుకొనుటకు వారు చేయగలిగిన దంతయూ చేయవలెను. తల్లిదండ్రులు మరియు పిల్లలు సువార్తను పంచుట ద్వారా వారి స్వంత సాక్ష్యమును బలపరచుకొని మరియు ఇతరులకు సువార్త యొక్క దీవెనలను తెచ్చుదురు. కుటుంబములు చేయగలవి:

- ఆజ్ఞలన్నిటిని పాటించుట ద్వారా మంచి మాదిరులుగా ఉండుట (మత్తయి 5:16 చూడుము).

• సంఘములోని వారి సభ్యత్వము కొరకు కృతజ్ఞత కలిగియుండుట (రోమా 1:16 చూడుము) మరియు వారు సభ్యులని ఇతరులు తెలుసుకొనునట్లు చేయుట.

• సంఘమును గూర్చి మరింత ఎక్కువ తెలుసుకొనుటకు వారిష్టపడుదురేమో పరిచయస్తులను అడుగుట.

• సువార్తను వినుటకు సిద్ధముగా యున్న ఒక కుటుంబము లేదా వ్యక్తిని ఎంపికచేయుటకు సహాయపడుమని ప్రభువును కోరుట.

• కుటుంబ గృహ సాయంకాలము లేదా సంఘ సమావేశము లేదా ప్రోత్సాహకార్యక్రమమునకు వారిని ఆహ్వానించుట, చదువుటకు సంఘ పుస్తకములు లేదా కరపత్రములు ఇచ్చుట లేదా సువార్త యొక్క దీవెనలను గూర్చి వారితో సంభాషించుట వంటి మార్గాలలో కుటుంబము లేదా వ్యక్తిని సంఘమునకు పరిచయము చేయుట.

• మిషనరీలచే బోధింపబడుటకు కుటుంబమును లేదా విడిగా వ్యక్తిని వారి గృహమునకు ఆహ్వానించుము.

తల్లిదండ్రులు తమకై తాము మరియు వారి పిల్లలు పూర్తికాల మిషనరీ సేవ చేయటానికి సిద్ధపడు బాధ్యతను కలిగియున్నారు . పిల్లలను ముఖ్యముగా కుమారులను సిద్ధపరచుటకు, తల్లిదండులు గృహమునందు సువార్తను బోధించవలెను. వ్యక్తిగత మరియు కుటుంబ లేఖన పఠనము మరియు ప్రార్థనలను కలిగియుండవలెను, మరియు సువార్తను పంచుట యొక్క బాధ్యతలు మరియు దీవెనలను గూర్చి తరచూ సంభాషించవలెను. మిషన్ల కొరకు డబ్బును దాయమని, కష్టపడి పనిచేయమని, స్వశక్తిపై ఆధారపడువారిగా ఉండుమని, ఇతరులను ప్రేమించి మరియు సేవ చేయమని వారు తమ పిల్లలకు బోధించగలరు.

## సజీవులు మరియు మృతుల కొరకు దేవాలయ విధులు



దేవాలయములలో, యోగ్యులైన సంఘ సభ్యులు పరిశుద్ధమైన విధులను అందుకొని మరియు దేవునితో నిబంధనలందు ప్రవేశించెదరు. మృతిచెందిన పితరుల కొరకు విధి కార్యములో కూడ వారు పాల్గొందురు. సాధ్యమైనచోట, తండ్రి తల్లి ఇద్దరూ వారి యాజకత్వపు నాయకులనుండి దేవాలయపు సిఫారసును పొంది మరియు వారి స్వంత దేవాలయ విధులను పొందుటకు దేవాలయమునకు వెళ్లవలెను. వారు దేవాలయమునకు వెళ్లలేకపోయినచో, దేవాలయ సిఫారసును కలిగియుండులాగున వారు యోగ్యతగా జీవించవలెను.

దేవాలయ విధులను పొందకుండా మరణించిన వారి పూర్వీకుల కొరకు వాటిని నిర్వహించు పవిత్ర బాధ్యతను కుటుంబములు కలిగియున్నవి. సంఘ సభ్యులు ఎవరైతే వారి స్వంత నిబంధనలను పొందియున్నారో వారు, తమ పూర్వీకుల కొరకు విధులను నిర్వహించుటకు కాలము, ఆర్థికము, మరియు దేవాలయ లభ్యత అనుమతించినంత తరచుగా దేవాలయమునకు తిరిగి వెళ్లవలెను.

తండ్రులు మరియు తల్లులు వారి మరియు వారి పిల్లల జీవితములలోని ప్రాముఖ్యమైన ఘటనలైన దీవెనల యోగ్యతా పత్రములు, బాప్తీస్మములు, నియామకములు, వివాహములు, మరియు మరణములను; ముఖ్యమైన లేఖలు, ఛాయాచిత్రములు, వార్తాపత్రికలనుండి కత్తిరించినవి మరియు అట్టి అంశములను కలిపి వ్రాయబడిన జాబితాను సేకరించవలెను. వారు తమ స్వంత వ్యక్తిగత చరిత్రలను సంగ్రహించి మరియు పతి కుటుంబ సభ్యుడూ ఒక వ్యక్తిగత చరిత్రను కొనసాగించులాగున ప్రోత్సహించవలెను. చిన్న పిల్లలు వారి స్వంత వ్యక్తిగత చరిత్రలను ప్రారంభించుటకు వారు సహాయపడవలెను.

కుటుంబములు వారి పూర్వీకులను గూర్చిన సమాచారమును సేకరించి మరియు వారి కుటుంబ చరిత్రలలోనికి దానిని సంగ్రహించవలెను. నాలుగు ఇటీవలి తరముల సమాచారమును సంగ్రహించుటతో వారు ప్రారంభించవలెను.

# నాయకత్వ తర్ఫీదు



స్టేకు, మిషను, లేక జిల్లా నాయకుల నడిపింపు క్రింద, యాజకత్వము మరియు సహాయక నాయకులు మూడు ప్రాథమిక యాజకత్వ విధులను గ్రహించుటకు మరియు నెరవేర్చుటకు తల్లిదండ్రులకు బోధించవలసియున్నది (పేజి సం., 12–15 చూడుము). వారి కుటుంబములను ఏవిధముగా నడిపించవలెనో తండ్రులకు మరియు తల్లులకు నాయకులు బోధించవలెను. కుటుంబములు ఒంటరిగా ఉన్న ప్రాంతములో నివసించుచున్న యెడల, స్టేకు, మిషను, లేక జిల్లా నాయకులు తల్లిదండ్రులు వారి బాధ్యతలను నేర్చుకొనునట్లు మరియు నెరవేర్చునట్లు చూడవలెను.

# గృహమందు ఆరాధనా కార్యక్రమములను జరుపుట (ఒంటరి ప్రాంతాలలోని కుటుంబముల కొరకు)



కొన్ని కుటుంబములు ఒంటరి ప్రాంతములలో నివసించును మరియు క్రమముగా వార్డు లేక బ్రాంచి సమావేశములకు హాజరుకాలేవు. స్టేకు, మిషను, లేక జిల్లా అధ్యక్షుని నుండి అనుమతితో అట్టి కుటుంబములు వారి గృహములలో ఆదివారపు ఆరాధన కార్యక్రమములను నిర్వహించవలెను. స్థాపించబడిన సంఘ విభాగములను కలిగిలేని ప్రాంతాలలో, కుటుంబములు ప్రాంతీయ అధ్యక్షుడినుండి అనుమతిని పొందవలెను.

తండ్రి లేక యాజకత్వము గల మరొకరు, అహరోను యాజకత్వములో యాజకుడు లేక మెల్కీసెదెకు యాజకత్వము కలిగి అతడు యోగ్యుడై, మరియు అతని యాజకత్వపు నాయకులనుండి అనుమతిని కలిగియున్న యెడల, సంస్కారమును సిద్ధపరచి మరియు దీవించవచ్చును. సంస్కారమును నిర్వహించుటను గూర్చి సూచనలు ఈ మార్గసూచికా గ్రంథములో 21–23 పేజిలలో ఉన్నవి.

ఆదివారపు ఆరాధన కార్యక్రమము సూక్ష్మముగా, భక్తిశ్రద్ధలతో, మరియు మర్యాదతో కూడినదిగా ఉండవలెను . ఇది ఈ క్రింది వాటిని కలిగియుండవచ్చు;

1. ప్రారంభ కీర్తన
2. ప్రారంభ ప్రార్థన
3. సంస్కారమును దీవించుట మరియు అందించుట
4. ఈ క్రింది విషయాలలో ఒకటి లేదా ఎక్కువ:

- ఒకటి లేదా రెండు చిన్న ప్రసంగములు లేదా సాక్ష్యములు
- కుటుంబముగా లేఖన పఠనము మరియు చర్చ
- కుటుంబ సభ్యునిచే ఒక పాఠము

5. ముగింపు కీర్తన
6. ముగింపు ప్రార్థన

ఆదివారపు ఆరాధన కార్యక్రమును ప్రణాళిక చేయుటలో, తల్లిదండ్రులు ప్రభువు ఆత్మ యొక్క నడిపింపును వెదకి అనుసరించవలెను. ఈ రకమైన కూడికను గూర్చి మోర్మన్ యొక్క గ్రంథములోని ప్రజలు ఒక మాదిరినిచ్చిరి: "మరియు ఆత్మ యొక్క క్రియల పద్ధతిని మరియు పరిశుద్ధాత్మ యొక్క అధికారము ద్వారా, వారి కూటములు సంఘము ద్వారా నడిపింపబడినవి; ఏలయనగా బోధించుటకు గాని లేక హెచ్చరించుటకు లేక ప్రార్థన చేయుటకు లేక విజ్ఞాపన చేయుటకు లేక పాడుటకు పరిశుద్ధాత్మ యొక్క శక్తి వారిని ఎట్లు నడిపించెనో, అది అట్లే చేయబడెను" (మొరోనై 6:9 చూడుము).

కుటుంబము వారి ప్రాథమిక మార్గసూచికగా లేఖనములను ఉపయోగించవలెను. అదనముగా, వారు సర్వసభ్య సమావేశ ప్రసంగములను, *సువార్త మూలాధారములను*, *సువార్త సూత్రములను*, *విశ్వాసమునకు యథార్థముగా ఉండుట*, *యౌవనుల బలము కొరకు*, మిషనరీ కరపత్రములు, సంఘ మాసపత్రికలు, మరియు సంఘ ఇతర ప్రచురుణలను మరియు దృశ్యశ్రవణ పరికరములను ఉపయోగించవచ్చు.

కుటుంబములో ఏ ఒక్కరూ సరియైన యాజకత్వమును కలిగియుండకపోతే, తల్లి లేక తండ్రి కీర్తనలు పాడుటకు, లేఖనములను అధ్యయనము చేయుటకు, ప్రార్థించుటకు, పరలోకపు తండ్రికి దగ్గరగా కలిసి చేరుటకు వారి కుటుంబ సభ్యులను ఒకటిగా సమకూర్చవచ్చు. కుటుంబమునకు ప్రత్యేకించబడిన యాజకత్వపు నాయకుడు ఈ కుటుంబములు సంస్కారమును పొందుటకు క్రమమైన అవకాశములను ఏర్పాటు చేయవలెను.

తల్లిదండ్రులు దూరప్రయాణము, వన భోజనములు, ఆరోగ్యకరమైన చలన చిత్రములు, బంధువులను దర్శించుట, క్రీడలు, సంగీత కార్యక్రమములు మరియు ఈతకొట్టుట వంటి వారపు దిన ప్రోత్సాహకార్యక్రమములను కలిగియుండవలెను.

కుటుంబము వారికి ప్రత్యేకించబడిన యాజకత్వపు నాయకునికి దశమభాగము మరియు ఉపవాస అర్పణలను మరియు ఇతర విరాళములను ఇవ్వవలెను.

కుటుంబము సంఘమునకు ఎటువంటి వ్రాతపూర్వక నివేదికలను అప్పగించదు, కానీ వారికి ప్రత్యేకించబడిన యాజకత్వపు నాయకుడు కుటుంబ శ్రేయస్సుపై నివేదికను అతనిని అడుగుచు, తండ్రిని క్రమముగా మౌఖిక సంభాషణ జరుపును . అవసరమైన చోట, నాయకులు ఈ మౌఖిక సంభాషణలను ఫోను ద్వారా జరపవచ్చు.

# యాజకత్వ విధులు మరియు దీవెనలు



యాజకత్వ విధులు ప్రభువుచేత ఇవ్వబడిన పరిశుద్ధ చర్యలు మరియు యాజకత్వపు అధికారముచే నిర్వహించబడును. యాజకత్వపు అధికారముచే స్వస్థపరచుటకు, ఆదరించుటకు, మరియు ప్రోత్సహించుటకు యాజకత్వ దీవెనలు ఇవ్వబడినవి. విధులను మరియు దీవెనలను నిర్వహించు సహోదరులు సువార్త సూత్రములకు అనుగుణముగా జీవించుచు మరియు పరిశుద్ధాత్మతో నడిపింపబడుటకు శ్రమించుచు తమను తాము సిద్ధపరచుకొనవలెను. వారు ప్రతి విధిని మరియు దీవెనను ఒక గౌరవప్రదమైన పద్ధతిలో నిర్వహించవలెను మరియు క్రింది విషయములను సంపూర్ణముగా అనుసరించవలెను; విధి తప్పనిసరిగా:

1. యేసుక్రీస్తు నామములో నిర్వహింపబడవలెను.
2. యాజకత్వపు అధికారముచే నిర్వహింపబడవలెను.
3. నిర్దిష్టపదములను లేదా ప్రతిష్టించబడిన తైలమును ఉపయోగించుట వంటి అవసరమైన పద్ధతులతో నిర్వహింపబడవలెను .
4. అవసరమైతే, సరియైన తాళపు చెవులను కలిగిన అధికారముగల ప్రత్యేక యాజకత్వ నాయకునిచే అనుమతించబడవలెను. పిల్లల నామకరణము మరియు దీవించుట, బాప్తీస్మములను మరియు నిర్ధారణలను నిర్వహించుట, యాజకత్వమును అనుగ్రహించుట, సంస్కారమును దీవించుట మరియు అందించుట,

*మరియు సమాధులను సమర్పించుట వంటి విధులకు యాజకత్వపు నాయకుని అనుమతి అవసరమైయున్నది.*

ఒక విధి లేక దీవెనలో కొందరు సహోదరులు పాల్గొనినప్పుడు, ఒక్కొక్కరు తన ఎడమచేతిని అతనికి ఎడమవైపున ఉన్న సహోదరుని భుజముపై తేలికగా ఉంచును. సహాయపడుటకు అనేకమంది యాజకత్వముగల వారిని ఆహ్వానించే అలవాటు ప్రోత్సహించబడుట లేదు.

తండ్రులు తమ కుటుంబాలలో గోత్రజనకులుగా సేవ చేయుటకు ఈ భాగములో వివరించబడిన విధులు మరియు దీవెనలు సహాయపడును.

## పిల్లల నామకరణము మరియు దీవించుట



"పిల్లలుగల క్రీస్తు సంఘము యొక్క ప్రతీ సభ్యుడు వారిని సంఘమునకు ముందు, యేసుక్రీస్తు నామములో వారిపై చేతులను ఉంచి మరియు ఆయన నామములో వారిని దీవించునట్టి ఎల్డర్ల వద్దకు తీసుకురావలెను" (సి మరియు ని 20:70 చూడుము). ఈ బయల్పాటును అనుసరించి, మెల్కీసెదెకు యాజకత్వముగల యోగ్యుడైన పురుషుడు పిల్లల నామకరణము మరియు దీవించుటలో పాల్గొనవచ్చు. *పిల్లల నామకరణము మరియు దీవించుట విధికి అధ్యక్షత వహించు అధికారముగల వారినుండి అనుమతి కావలెను.*

ఒక బిడ్డను దీవించినప్పుడు, మెల్కీసెదెకు యాజకత్వముగల పురుషులు గుండ్రముగా కూడి వారి చేతులలో బిడ్డను పట్టుకొందురు. పెద్ద బిడ్డను దీవించునప్పుడు, సహోదరులు వారి చేతులను బిడ్డ శిరస్సుపై తేలికగా ఉంచుదురు. దీవెన ఇచ్చు వ్యక్తి:

1. పరలోకపు తండ్రిని సంబోధించును.
2. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారముచేత ఈ దీవెన ఇవ్వబడునని చెప్పును.
3. పిల్లవానికి ఒక పేరును పెట్టును.
4. ఆత్మ నడిపించినట్లుగా ఒక యాజకత్వపు దీవెన ఇచ్చును.
5. యేసుక్రీస్తు యొక్క నామములో ముగించును.

## బాప్తీస్మము

*అధ్యక్షత్వము వహించు అధికారుల యొక్క నడిపింపు క్రింద,* యోగ్యతగల యాజకుడు లేక మెల్కీసెదెకు యాజకత్వముగల వ్యక్తి బాప్తీస్మమును నిర్వహించవచ్చు. ఆ విధముగా చేయుటకు అతడు:

1. బాప్తీస్మము పొందు వ్యక్తితో అతడు నీటిలో నిలబడును.

2. సౌకర్యము మరియు భద్రత కొరకు, వ్యక్తి యొక్క కుడిచేతి మణికట్టును తన ఎడమ చేతితో పట్టుకొనును; బాప్తిస్మము పొందబోవు వ్యక్తి బాప్తిస్మము ఇచ్చు వాని ఎడమచేతి మణికట్టును అతడి లేక ఆమె ఎడమచేతితో పట్టుకొనును.



3. అతడు కుడిచేతిని చదరముగా పైకిలేపును.
4. వ్యక్తి యొక్క పూర్తి పేరును పలికి మరియు ఇట్లు చెప్పును, "యేసుక్రీస్తు నామములో అధికారమును పొందినవాడనై, తండ్రి యొక్కయూ, కుమారుని యొక్కయూ మరియు పరిశుద్ధాత్మ యొక్కయు నామములో నేను నీకు బాప్తిస్మమిచ్చుచున్నాను" (సి మరియు ని 20:73).
5. ఆ వ్యక్తి సౌకర్యార్ధమై అతడు లేక ఆమె తన కుడిచేతితో తన నాశికను పట్టుకొనవలెను; బాప్తిస్మమును నిర్వహించుచున్న వ్యక్తి అతడి వెనుక భాగము యొక్క పైభాగమున చేతిని వుంచి, ఆ వ్యక్తిని పూర్తిగా వ్యక్తి యొక్క దుస్తులతో సహా ముంచవలెను.
6. నీటినుండి బయటకు వచ్చుటకు ఆ వ్యక్తికి సహకరించును.

ఇద్దరు యాజకులు లేక మెల్కీసెదెకు యాజకత్వముగల పురుషులు అది సరిగా జరిగెనని ధృవీకరించుటకు ప్రతీ బాప్తీస్మముకు సాక్షులుగా ఉందురు. సిద్ధాంతము మరియు నిబంధనలు 20:73 లో ఇవ్వబడిన మాటలు ఖచ్చితముగా పలుకబడని యెడల లేదా వ్యక్తి యొక్క శరీర భాగము లేదా దుస్తులు పూర్తిగా మునగని యెడల బాప్తీస్మమును తిరిగి జరపవలెను. తడిచినప్పుడు స్పష్టముగా కనిపించని తెల్లని దుస్తులను బాప్తీస్మము పొందిన వ్యక్తి మరియు విధిని నిర్వహించిన వ్యక్తి ధరించవలెను.

## నిర్ధారణ

తొమ్మిది లేదా ఎక్కువ వయస్సు కలిగి మార్పు చెందినవారు మరియు ఎనిమిదేండ్లు కలిగి తల్లిదండ్రులిరువురు సభ్యులు కాని వారు సంస్కార సమావేశములో



నిర్ధారింపబడెదరు (సి మరియు ని 20:41 చూడుము). తల్లి తండ్రి కనీసము ఒకరు సంఘ సభ్యులైతే లేక బాప్తీస్మము మరియు నిర్ధారణ కొరకు తల్లిదండ్రులిరువురు అనుమతిచ్చినట్లయితే ఎనిమిది సంవత్సరాల వయస్సుగల పిల్లలు బాప్తీస్మము వెంటనే బాప్తీస్మము తీసుకొనిన స్థలమువద్ద నిర్ధారింపబడవచ్చు. బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుని అధ్వర్యములో, మెల్కీసెదెకు యాజకత్వముగల ఒకరు లేక ఎక్కువ మంది పురుషులు ఈ విధిని నిర్వహించవచ్చు. వారు తమ చేతులను తేలికగా వ్యక్తిశిరస్సుపై ఉంచుదురు. ఎవరైతే విధిని నిర్వహించునో అతడు:

1. వ్యక్తి యొక్క పూర్తి పేరును చెప్పును.
2. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారము చేత విధి నిర్వహించబడునని చెప్పును.
3. వ్యక్తిని యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘ సభ్యుడిగా నిర్ధారించును.
4. "పరిశుద్ధాత్మను పొందుము" అని చెప్పుచూ, పరిశుద్ధాత్మ వరమును అనుగ్రహించును.
5. ఆత్మ నడిపించినట్లుగా ఒక యాజకత్వ దీవెనను ఇచ్చును.
6. యేసుక్రీస్తు నామములో ముగించును.

## యాజకత్వమును అనుగ్రహించి యాజకత్వ కార్య స్థానములకు నియమించుట

*అహరోను యాజకత్వమును ఇచ్చుట మరియు పరిచారకుడు, బోధకుడు,*



*మరియు యాజకుల కార్యాలయములకు నియామకములను బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుడు పర్యవేక్షించును.* అహరోను యాజకత్వములోని కార్య స్థానమునకు ఒక వ్యక్తి నియమింపబడకముందు అతడు బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షునితో మౌఖిక సంభాషణ జరపబడి యోగ్యునిగా కనుగొనబడవలెను. మరియు, అతడు సంస్కార సమావేశములో ఆమోదింపబడవలెను. బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుని అనుమతితో, ఒక యాజకుడు మరొక వ్యక్తిపై అహరోను యాజకత్వమును దయచేసి మరియు అహరోను యాజకత్వములోని కార్యాలయమునకు అతని నియమించవచ్చు.

స్టేకు *లేక మిషను అధ్యక్షుడు మెల్కీ సెదెకు యాజకత్వమును ఇచ్చుట మరియు ఎల్డర్ మరియు ప్రధాన యాజకుని కార్యాలయములకు నియామకమును పర్యవేక్షించును.*

ఒక వ్యక్తికి యాజకత్వము దయచేయుట లేక యాజకత్వ కార్యస్థానమునకు నియమించుటకు, ఒకరు లేదా

ఎక్కువమంది ఎవరైతే అవసరమగు యాజకత్వమును కలిగియున్నారో మరియు అధ్యక్షత్వము వహించు అధికారముచేత అధికారము కలిగియున్నవారు వ్యక్తి యొక్క శిరస్సుపై తేలికగా చేతులను ఉంచుదురు. విధిని నిర్వహించు ఒకరు:

1. వ్యక్తి యొక్క పూర్తి పేరును చెప్పును.
2. ఏ అధికారము చేత ఆ విధి నిర్వహించబడుచున్నదో (అహరోను లేదా మెల్కీసెదెకు యాజకత్వము) చెప్పును.
3. ఇదివరకు ఇవ్వబడకపోతే , అహరోను లేదా మెల్కీసెదెకు యాజకత్వమును ఇచ్చును.
4. అహరోను లేక మెల్కీసెదెకు యాజకత్వములోని కార్యస్థానమునకు ఆ వ్యక్తిని నియమించును మరియు ఆ కార్యస్థానము యొక్క హక్కులు, శక్తులు, మరియు అధికారములను ఇచ్చును.
5. ఆత్మ నడిపించినట్లుగా ఒక యాజకత్వ దీవెనను ఇచ్చును.
6. యేసుక్రీస్తు నామములో ముగించును.

## సంస్కారము



సంస్కారము చాలా పరిశుద్ధమైన విధి. సంస్కారములో పాల్గొనుట, యేసుక్రీస్తు యొక్క జీవితము, బోధనలు, మరియు ప్రాయశ్చిత్తమును జ్ఞాపకముంచుకొనుటకు అవకాశమును ఇచ్చును. బాప్తీస్మ సమయమందు మనము ప్రభువుతో చేసిన నిబంధనలను తిరిగి ప్రారంభించుటకు సమయము ఇదియే (మోషైయ 18:8–10 చూడుము).

బోధకులు మరియు యాజకులు సంస్కారమును సిద్ధపరచవచ్చు; యాజకులు దానిని దీవించవచ్చు; పరిచారకులు, బోధకులు, మరియు యాజకులు దానిని అందించవచ్చు. మెల్కీసెదెకు యాజకత్వము కలిగిన సహోదరులు సంస్కారమును సిద్ధపరచి, దీవించి, మరియు అందించవచ్చు కానీ కొద్దిమంది అహరోను యాజకత్వ సహోదరులు లభ్యమైనప్పుడు మాత్రమే సాధారణముగా ఆలాగు చేయును. ఒక వ్యక్తి తీవ్రమైన పాపమును చేసిన యెడల, అతడు పశ్చాత్తాపపడి తన బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షునితో విషయము పరిష్కరించబడు వరకు అతడు సంస్కారమును సిద్ధపరచరాదు, దీవించరాదు, లేక అందించరాదు.

సంస్కారమును సిద్ధపరచి, దీవించి, మరియు అందించువారు ప్రభువు తరపున ఈ విధిని ఇతరులకు చేయుచున్నారు. యాజకత్వముగల ప్రతి ఒక్కరూ ఈ నియామకమును గంభీరమైన, భయభక్తిగల వైఖరితో సమీపించవలెను. అతడు ఆకర్షణీయముగా, పరిశుభ్రముగా మరియు

సరియైన తీరుగా ధరించియుండవలెను. వ్యక్తి యొక్క తీరు విధి యొక్క పరిశుద్ధతను ప్రతిబింబించవలెను.

సంస్కారమును సిద్ధపరచే సహోదరులు, సమావేశము ప్రారంభము కాకముందే అట్లు చేయవలెను. పరిశుభ్రమైన రొట్టె పళ్లెములో విరచని రొట్టెను ఉంచవలెను మరియు తాజా నీరు కలిగిన సంస్కార గిన్నెలను కలిగిన పళ్లెమును సంస్కారపు బల్లపై ఉంచవలెను. వారు రొట్టె మరియు నీటిని ఒక తెల్లని పరిశుభ్రమైన బట్టతో కప్పవలెను.

సంస్కార కీర్తన పాడుచుండగా, సంస్కార బల్లవద్ద ఉన్నవారు రొట్టె పళ్లెముపైనుండి బట్టను తొలగించి మరియు రొట్టెను చిన్న చిన్న ముక్కలుగా విరచవలెను. కీర్తన పూర్తియైన తరువాత, రొట్టెను దీవించు వ్యక్తి మోకరించి మరియు సంస్కార ప్రార్థనను రొట్టె కొరకు అర్పించవలెను. తరువాత సహోదరులు రొట్టెను భయభక్తులతో మరియు క్రమమైన రీతిలో హాజరైన వారికి అందించును. సమావేశమందు అధ్యక్షత్వము వహించు అధికారులు మొదట సంస్కారమును పొందవలెను. హాజరైన ప్రతీ ఒక్కరికి రొట్టెను తీసుకొను అవకాశము కలిగినప్పుడు, దానిని అందించువారు వారి పళ్లెములను సంస్కార బల్లయొద్దకు తీసుకొనివెళ్లుదురు. సంస్కారమును దీవించిన వారు రొట్టె అందించబడిన వెంటనే పళ్లెమును కప్పవలెను.

సంస్కార బల్లయొద్ద నున్నవారు నీళ్ల పళ్లెములపైనుండి బట్టను తొలగింతురు. నీటిని దీవించు వ్యక్తి మోకరించి సంస్కార ప్రార్థనను నీటికొరకు అర్పించును. తరువాత సహోదరులు హాజరైన వారికి నీటిని అందించెదరు. పళ్లెములు తిరిగి సంస్కార బల్లయొద్దకు తేబడి తిరిగి మూయబడును. సంస్కారమును దీవించి మరియు అందించు సహోదరులు తరువాత సమూహముతో కలిసి కూర్చుందురు.

పిల్లలతో కూడా కలిపి, సంస్కారము సంఘ సభ్యుల కొరకైనది. సమావేశమును నిర్వహించు వ్యక్తి అది సభ్యులకు మాత్రమే అందించబడునని ప్రకటించరాదు; సభ్యులు కానివారు దానిని తీసుకొనుటను అడ్డుకొనుటకు ఎటువంటి చర్య తీసుకొనరాదు.

సంస్కార ప్రార్థనలు స్పష్టముగా, ఖచ్చితముగా, మరియు మర్యాదతోను పలుకబడవలెను. సంస్కారమును ఆశీర్వదించుచున్న వ్యక్తి పలుకుటలో తప్పు చేసి మరియు తనకు తాను సరిచేసుకోనప్పుడు, బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుడు ప్రార్థన మరలా చేయమని దానిని సరిగా చేయమని అడుగును.

రొట్టెపై ప్రార్థన ఇట్లుండును:

"ఓ దేవా, నిత్యుడవగు తండ్రీ, మీ కుమారుడైన యేసుక్రీస్తు నామమున, ఈ రొట్టెను, దానిలో పాలుపొందుచున్న వారందరి ఆత్మల కొరకు ఆశీర్వదించి పరిశుద్ధపరచుమని, అది వారు మీ కుమారుని యొక్క శరీరము యొక్క జ్ఞాపకార్థముగా తినునట్లు, మరియు మీకు సాక్ష్యమిచ్చునట్లును, ఓ దేవా నిత్యుడవగు తండ్రి వారు మీ కుమారుని యొక్క నామమును తమపైన తీసుకొనుటకు ఇష్టపడుచూ మరియు ఎల్లప్పుడు ఆయనను

జ్ఞాపకము చేసుకొని, మరియు ఆయన వారికిచ్చిన ఆయన యొక్క ఆజ్ఞలను పాటించునట్లు వారు ఎల్లప్పుడు ఆయన ఆత్మను వారితో కలిగియుండునట్లు, మిమ్ము అడుగుచున్నాము. ఆమేన్" (సి మరియు ని 20:77 మరియు మొరోనై 4).

నీటిపై ప్రార్థన ఇట్లుండును:

"ఓ దేవా, నిత్యుడవగు తండ్రీ, మీ కుమారుడైన యేసుక్రీస్తు నామమున, దీనిని (నీటిని) త్రాగుచున్న వారందరి ఆత్మల కొరకు ఆశీర్వదించి పరిశుద్ధపరచుమని, అది వారు వారి కొరకు చిందించబడిన మీ కుమారుని యొక్క రక్తమును జ్ఞాపకార్ధముగా దీనిని చేయునట్లు, ఓ దేవా నిత్యుడవగు తండ్రీ, వారు ఎల్లప్పుడు ఆయనను జ్ఞాపకము చేసుకొని, ఆయన ఆత్మను తమతో కలిగియుండునట్లు మిమ్ము అడుగుచున్నాము. ఆమేన్" (సి మరియు ని 20:77 మరియు మొరోనై 4).

సమావేశము తరువాత సాధ్యమైనంత త్వరగా సంస్కారము బల్లపైనుండి తొలగింపబడవలెను. మిగిలిపోయిన రొట్టెను ఆహారము కొరకు ఉపయోగించవచ్చు.

*సంస్కారమును దీవించి అందించుటకు అధ్యక్షత్వము వహించు అధికారమునుండి అనుమతి కావలెను.*

## తైలమును ప్రతిష్టించుట

మెల్కీసెదెకు యాజకత్వముగల ఒకరు (లేక ఎక్కువమంది) రోగి లేక బాధింపబడిన వారిని అభిషేకించు పరిశుద్ధ ఉద్దేశము కొరకు పరిశుభ్రమైన ఒలీవ తైలమును ప్రతిష్టించును. తైలమును ప్రతిష్టించు ఒకరు:



1. మూత తెరవబడిన ఒలీవ తైలపు సీసాను పట్టుకొనును.
2. మన పరలోకపు తండ్రిని సంభోధించును.
3. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారముతో అతడు చేయుచున్నాడని చెప్పును.
4. తైలమును ప్రతిష్టించును (సీసాను కాదు) మరియు వ్యాధిగ్రస్తులు మరియు బాధింపబడిన వారి కొరకు దానిని ప్రత్యేకించును.
5. యేసుక్రీస్తు నామములో ముగించును.

## రోగులను దీవించుట

మెల్కీసెదెకు యాజకత్వముగల పురుషులు మాత్రమే రోగులను లేక బాధింపబడిన వారిని దీవించవచ్చు. సాధారణముగా ఇద్దరు లేక ఎక్కువమంది కలిసి దీవించవచ్చును, కానీ ఒకరు కూడా దానిని చేయవచ్చును. ప్రతిష్టించబడిన తైలము లభ్యము కానియెడల, మెల్కీసెదెకు యాజకత్వము కలిగిన వ్యక్తి యాజకత్వపు అధికారముచే ఒక దీవెన ఇవ్వవచ్చు.

మెల్కీసెదెకు యాజకత్వము కలిగిన తండ్రి తన కుటుంబములోని రోగులైన సభ్యులను దీవించవలెను. అతడు మెల్కీసెదెకు యాజకత్వముగల మరొక పురుషుని తనకు సహాయపడమని కోరవచ్చు.

రోగులను దీవించుట రెండు భాగములను కలిగియున్నది: (1) తైలముతో అభిషేకించుట మరియు (2) అభిషేకమును బంధించుట.

### తైలముతో అభిషేకించుట

మెల్కీసెదెకు యాజకత్వముగల ఒక పురుషుడు రోగియైన వ్యక్తిని అభిషేకించును. ఆవిధముగా చేయుటకు అతడు:

1. ప్రతిష్టించబడిన తైలము యొక్క ఒక బొట్టును వ్యక్తి శిరస్సుపై వేయును.
2. వ్యక్తి యొక్క శిరస్సుపై తన చేతులను తేలికగా ఉంచి అతడు లేక ఆమె యొక్క పూర్తి పేరుతో ఆ వ్యక్తిని పిలచును.
3. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారముతో అతడు వ్యక్తిని అభిషేకించుచున్నాడని చెప్పును.
4. రోగులకు మరియు బాధింపబడిన వారిని అభిషేకించుటకు ప్రతిష్టించబడిన తైలముతో అతడు అభిషేకించుచున్నాడని చెప్పును.
5. యేసుక్రీస్తు నామములో ముగించును.

### అభిషేకమును బంధించుట

సాధారణముగా, మెల్కీసెదెకు యాజకత్వముగల ఇద్దరు లేక ఎక్కువమంది వారి చేతులను వ్యక్తి యొక్క శిరస్సుపై తేలికగా ఉంచెదరు. వారిలో ఒకరు అభిషేకమును బంధించును. ఆవిధముగా చేయుటకు, అతడు:

1. ఆ వ్యక్తిని అతని లేక ఆమె పూర్తి పేరుతో పిలచును.
2. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారముతో అతడు అభిషేకమును బంధించుచున్నాడని చెప్పును.
3. ఆత్మ నడిపించినట్లుగా ఒక దీవెన ఇచ్చును.
4. యేసుక్రీస్తు నామములో ముగించును.

## తండ్రి యొక్క దీవెనలు మరియు ఆదరణ మరియు సలహాగల ఇతర దీవెనలు



తండ్రి యొక్క దీవెనలు మరియు ఇతర యాజకత్వ దీవెనలు ఆత్మచేత నడిపించబడినట్లుగా నడిపింపును మరియు ఆదరణనిచ్చుటకు ఇవ్వబడినవి.

మెల్కీసెదెకు యాజకత్వము గల తండ్రి తన పిల్లలకు తండ్రి యొక్క దీవెనలను ఇచ్చును. పిల్లలు ఇంటికి దూరముగా పాఠశాలకు హాజరగుటకు లేక మిషన్లపై వెళ్లినప్పుడు, లేదా వారు ఉద్యోగమును ప్రారంభించినప్పుడు,

వివాహము చేసుకొనినప్పుడు, మిలటరీ సేవలో ప్రవేశించినప్పుడు, లేదా అసాధారణమైన వ్యక్తిగత సవాళ్లను ఎదుర్కొనినప్పుడు ఈ దీవెనలు ప్రత్యేకముగా సహాయము చేయును. ఈ దీవెనలు కుటుంబమునకు గొప్ప బలము కాగలవు. ఒక కుటుంబము కుటుంబ నివేదికల కొరకు తండ్రి దీవెనలను వ్రాసియుంచవచ్చు, కానీ ఇది సంఘ నివేదికలలో భద్రపరచబడదు. అవసర సమయాలలో తండ్రి దీవెనలను కోరమని తల్లితండ్రులు పిల్లలను ప్రోత్సహించవలెను.

మెల్కీసెదెకు యాజకత్వముగల యోగ్యులైన పురుషులు వారి భార్యలకు, మిగిలిన కుటుంబ సభ్యులకు, మరియు వాటిని కోరిన ఇతరులకు కూడ ఆదరణ మరియు సలహాగల దీవెనలను ఇవ్వవచ్చు.

తండ్రి యొక్క దీవెనలు లేక ఆదరణ మరియు సలహాగల ఇతర దీవెనలను ఇచ్చుటకు, మెల్కీసెదెకు యాజకత్వము కలిగిన పురుషుడు, ఒంటరిగా లేదా మెల్కీసెదెకు యాజకత్వమును కలిగియున్న ఒకరు లేక ఎక్కువమంది యోగ్యులైన పురుషులు, దీవెనలను పొందుచున్న వ్యక్తి యొక్క శిరస్సుపై వారి చేతులను తేలికగా ఉంచుదురు. ఇటువంటి దీవెనలకు తైలము అవసరములేదు. దీవెనను ఇచ్చుచున్న ఒకరు:

1. ఆ వ్యక్తిని అతని లేక ఆమె పూర్తి పేరుతో పిలచును.
2. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారముతో అతడు దీవెనను ఇచ్చుచున్నాడని చెప్పును.
3. ఆత్మ నడిపించినట్లుగా ఒక దీవెన ఇచ్చును.
4. యేసుక్రీస్తు నామములో ముగించును.

## సమాధులను ప్రతిష్టించుట

*సమాధులను సమర్పించు వ్యక్తి తప్పనిసరిగా మెల్కీసెదెకు యాజకత్వమును కలిగియుండవలెను మరియు కార్యక్రమమును జరుపు యాజకత్వ అధికారిచే తప్పక అధికారమివ్వబడవలెను.* ఒక సమాధిని సమర్పించుటకు అతడు:

1. మన పరలోకపు తండ్రిని సూచించును.
2. మెల్కీసెదెకు యాజకత్వము యొక్క అధికారముతో సమాధిని సమర్పించుచున్నానని అతడు చెప్పును.
3. మరణించిన వారి శరీరము కొరకు విశ్రాంతి ప్రదేశముగా సమాధి ప్రదేశమును సమర్పించి ప్రతిష్టించును.
4. సరియైన చోట, పునరుత్థానము వరకు ఆ ప్రదేశమును పరిశుద్ధపరచబడుటకు మరియు కాపాడబడుటకు ప్రార్థించును.
5. ఆ కుటుంబమును ఓదార్చుమని ప్రభువుని కోరును మరియు ఆత్మ నడిపించినట్లుగా ఇతర ఆలోచనలను వ్యక్తపరచును.
6. యేసుక్రీస్తు నామములో ముగించును.

కుటుంబము ఎంచుకొనిన యెడల ఒక వ్యక్తి (మెల్కీసెదెకు యాజకత్వము గల వ్యక్తిని ఎంచిన) సమర్పణ ప్రార్థనకంటె బదులుగా సమాధిశాల ప్రార్థనను చేయవచ్చు.

# సంఘ వనరులను సంపాదించుట మరియు కుటుంబ చరిత్రపై సమాచారమును కనుగొనుట

స్థానిక నాయకులు మరియు ఇతర సభ్యులు లేఖనములు, అధ్యయన క్రమములు, సంఘ మాసపత్రికలు, వస్త్రములు, మరియు దేవాలయ వస్త్రములను కలిపి సంఘ వనరులను సంఘ పంపిణీ కేంద్రమునుండి లేక సేవా కేంద్రము, Salt Lake Distribution Center (సాల్ట్‌లేక్ పంపిణీ కేంద్రము), లేక సంఘ అధికారిక ఇంటర్నెట్ సైట్ ద్వారా సంపాదించగలరు, అది www.lds.org వద్ద కనుగొనబడును.

కుటుంబ చరిత్ర కార్యముపై సమాచారము సంఘ కుటుంబ చరిత్ర ఇంటర్నెట్ సైట్‌లో లభ్యమగును, అది www.familysearch.org వద్ద కనుగొనబడును.

THE CHURCH OF
JESUS CHRIST
OF LATTER-DAY SAINTS

TELUGU
4 02311 80421 4
31180 421